


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఫిబ్రవరి : 02 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 26



# నేడు కొలువుతీరనున్న ఎయంసీ పాలకమండలి



..2వ పేజీలో



RK అగ్నిన్యూస్ The Power Of Truth

02 శుక్రవారం,ఫిబ్రవరి 2024

## మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నేడు కొలువు తీరనుంది. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి గౌరవ అధ్యక్షులు గా వ్యవహరిస్తారు. అధ్యక్షులు గా ఏవన్ గ్లోబల్ కాలేజీ ఛైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ ఆలీబేగ్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆర్యవైశ్య ప్రముఖులు పానుగంటి మురళీ వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేస్తున్నారు. డైరెక్టర్లుగా డాక్టర్ మఖ్బుల్ బాష, పియల్పీ యాదవ్,కర్ణా రమాదేవి నరసింహారెడ్డి, వూటుకూరి సురేష్,చక్కా సత్యనారాయణ,ఇల్లూరి శారద, తూంపాటి ఆంజనేయులు,పేరూరి లక్ష్మీదేవి, షేక్ నూర్జహాన్, ఓర్సు పటమ్మ, వేశపోగు రాజు, కోల వసంత కుమారి, శ్రీరాం అంకమ్మలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రమాణస్వీకారం నేటి ఉదయం 10 గంటల కు మార్కెట్ యార్డు నందు నిర్వహించనున్నట్లు చైర్మన్ షంషీర్ ఆలీబేగ్ తెలిపారు.

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కె.పి



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మండలం వేముల కోట గ్రామ పంచాయతీ సచివాలయం -1 పరిధిలో రైతు భరోసా కేంద్రం, వై యస్ ఆర్ హెల్త్ క్లీనిక్ సెంటర్ ను, సచివాలయం -2 పరిధిలో రైతు భరోసాకేంద్రం, వై యస్ ఆర్ హెల్త్ క్లీనిక్ నూతన భవనాలను ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి , వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గురువారం నిర్వహించిన ఈకార్యక్రమంలో సర్పంచ్ గుంజా రమాదేవి, ఎంపీడీవో తోట చందన, ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## వేడుకగా వీఆర్ఓ సుబ్బరామిరెడ్డి
# పదవీవిరమణ సభ




అగ్ని న్యూస్, మార్కాపురం: వీఆర్వో సుబ్బరామిరెడ్డి పదవీవిరమణ సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక మార్కాపురం ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణం నందు పదవీ విరమణసభ వేడుకను తలపించే విధంగా జరిగింది. తహశీల్దార్ మంజునాథ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం లో మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, మాజీ ఏఎంసీ చైర్మన్ డివి కృష్ణారెడ్డి, డాక్టర్ మన్నే రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ నాయకులు, సుబ్బరామిరెడ్డి కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని పదవీవిరమణ కార్యక్రమం విజయవంతం చేశారు. వేలాది మంది ఆత్మీయులు రావడం తో తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది.

## మల్లన్న సేవలో
# నారా లోకేష్
## - లోకేష్ కు స్వాగతం పలికిన కందుల





అగ్ని న్యూస్, శ్రీశైలం శ్రీశైల పుణ్యక్షేత్రానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి శ్రీశైలం నియోజకవర్గ ఇన్చార్జి బుడ్డా రాజశేఖరరెడ్డి, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి లు హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీస్సులు అందించారు. లోకేష్ కు స్వాగతం పలికిన వారిలో శ్రీశైలం నియోజకవర్గ నాయకులతో పాటు మార్కాపురం మునిసిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ లు ఉన్నారు.


# బీజేపీ లో చేరిన పలువురు యువకులు



అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పాలనా దక్షత కు ఆకర్షితులైన పలువురు యువకులు బీజేపీ లో చేరారు. గురువారం మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో వారు నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు నేతృత్వంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నరేంద్ర మోడీ ని మరొకసారి ప్రధానిని చేయాలని ఆకాంక్షతో యువకులు బిజెపి పార్టీలో చేరడం జరిగిందని కృష్ణారావు అన్నారు. పార్టీ లో చేరిన వారిలో గుండారెడ్డి సుబ్బారెడ్డి, డి కాసిం, దేశపోయిన శీను, ధనకొండ శీను తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ యువకులు,మేధావులు దేశభక్తి గలవారు పార్టీ లో చేరి దేశం అభివృద్ధి కి దోహదపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ ,అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పి రామచంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, ఏవి సుబ్బారావు, కామేశ్వరరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన... ఆయుష్మాన్ సర్వే

### పరిశీలించిన ఎంపీడీవో



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని బీ చెర్లోపల్లె గ్రామంలో ఎంపీడీవో రాజుకుమార్ , పంచాయతీ సెక్రెటరీ బాలకోటయ్య, యలమందయ్య తో కలిసి కులగణన, ఆయుష్మాన్ భారత్ సర్వే ను పరిశీలించారు.సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లతో నిర్వహిస్తున్న ఇంటింటి కులగణన సర్వే,ఆయుష్మాన్ భారత్ సర్వే జరిగిన తీరును ఎంపీడీవో రాజు కుమార్,వాలంటీర్స్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అణగారిన వర్గాల అభ్యున్నతికి కుల గణన ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఆర్థిక, సామాజిక సాధికారత దిశగా ఈ కుల గణన చేయూత నిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందకుండా ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోయినా, ఈ కుల గణన ద్వారా సులువుగా తెలుస్తుందని, తద్వారా వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించుటకు వీలుంటుందని తెలిపారు.వాలంటీర్స్ జాగ్రత్తగా ఈ సర్వేలన్ని నిర్వహించాలని, తద్వారా పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చిన వారమవుతామని, ఎలా చేయాలో వారికి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామయ్య , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు ఉన్నారు.



## త్రిపురాంతకం సీఐ గా సుబ్బారావు

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గుంటూరు రేంజ్ లో పనిచేస్తున్న సూరేపల్లి సుబ్బారావును నియమిస్తూ గుంటూరు రేంజ్ డీఐజీ పాల్ రాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారుల బదిలీల ప్రక్రియ జోరుగా సాగుతోంది.సీఐ గా బాధ్యతలు చేపట్టిన సుబ్బారావు మర్యాదపూర్వకంగా యర్రగొండపాలెంనియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ను కలిశారు.



## పేద ప్రజలకు అండగా ఉండే బడ్జెట్

### - బీజేపీ అసెంబ్లీ ఇన్చార్జి పీవీ

అగ్ని న్యూస్, మార్కాపురం:కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు, రైతులకు మేలు జరిగే విధంగా ఉందని బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు అన్నారు. దేశంలో సొంత ఇల్లు ప్రతి ఒక్కరికి ఉండాలనే ఉద్దేశ్యంతో రాబోవు ఐదు సంవత్సరాలకు రెండు కోట్ల మంది ప్రజానీకానికి గృహాలు కట్టించే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను కేటాయించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.పేదల, రైతుల పక్షపాతిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిలుస్తుందని పివి కృష్ణారావు పేర్కొన్నారు.




మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటి
నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ మేడా ప్రసాద్
KPM టెక్స్‌టైల్స్ & KPM శారీస్ - మార్కాపురం


మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటి
నూతన పాలక మండలికి
శుభాకాంక్షలు
శ్రీ రామడుగు రమేష్
శ్రీ రామడుగు గోపి


నేడు మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటి
డైరెక్టర్ గా 2 వ పర్యాయం ప్రమాణ స్వీకారం చేయుచున్న
శ్రీమతి కర్నా రమాదేవి నరసింహారెడ్డి లకు
శుభాకాంక్షలు
శ్రీ గుంటక సుబ్బారెడ్డి
ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమసేవాసంఘం - మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్
చైర్మన్ : బంగారమ్మ దేవస్థానం , మార్కాపురం
చైర్మన్ : శ్రీ కాశినాయన ఆశ్రమము, దేవరాజుగట్టు
మెంబర్ : ఆమలక లక్ష్మీనారాయణ స్వామి (వెంకచ్చమ్మ గుడి, మార్కాపురం )


నా పట్ల నమ్మకం వుంచి ...
మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటి
డైరెక్టర్ గా 2 వ పర్యాయం అవకాశం కల్పించిన
ప్రియతమ ఎమ్మెల్యే శ్రీ కె.పి. నాగార్జున రెడ్డి గారికి
కృతజ్ఞాతాభివందనాలు
శ్రీమతి & శ్రీ
కర్నా రమాదేవి
నరసింహారెడ్డి
ఎయంసి డైరెక్టర్ , మార్కాపురం


మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న
YSR కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రటరీ, A1 గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజి ఛైర్మన్,
మిత్రులు, శ్రేయోభిలాషి, నిగర్వి, విద్యావేత్త..
డా॥ మీర్జా షంషీర్ ఆలీబేగ్ గారికి
మరియు వైస్ ఛైర్మన్, డైరెక్టర్లకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ మీర్జా షంషీర్ అలీబేగ్
ఛైర్మన్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ
మార్కాపురం


మురారి వెంకటేశ్వర్లు
మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన
మా ఆత్మీయ సోదరుడు, YSR కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రటరీ,
A1 గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజి ఛైర్మన్
డా॥ మీర్జా షంషీర్ ఆలీబేగ్ గారికి
మరియు పాలకవర్గ సభ్యులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
YOUNG
LEADER
మేడా బదరినాధ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర MSME డైరెక్టర్

# స్ఫూర్తిదాయకంగా భవనాల సముదాయం....!

- ఎంపీడీవో రాజు కుమార్





అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని బీ చెర్లోపల్లె గ్రామంలో 43.6 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని,23.94 లక్షల ఆర్బికే సెంటర్ ని, 20.8 లక్షల విలేజ్ హెల్త్ సెంటర్ ని ఎంపీడీవో రాజు కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతవహించిన సర్పంచ్ లు ఆకుమళ్ళ శ్రీనివాసులరెడ్డి, కంచర్ల సుబ్బయ్య, ఎంపీటీసీ మ ాడమంచు రాజారావు, మాజీ ఎంపిటిసి మూల రమాదేవి, బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి, మూల అలూరి రెడ్డి, కి సాదరంగా స్వాగత ం పలుకుతూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజుకుమార్ మాట్లాడుతూగ్రామాల పరిపాలన దృష్ట్యా ప్రజల కొరకు ప్రజల కోసం మండల కేంద్రాలకు తిరిగే పని లేకుండా తమ గ్రామంలోనే ప్రభుత్వం అందించే అనేక రకాల సేవలు వినియోగించుకునేలా ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ రూపొందించిందని అన్నారు. ఈ సచివాలయం ద్వా రా సుమారు ఎనిమిది వందలముప్పై ఐదు సేవలు అందుబాటులో ఉంటాయని,సచివాలయ ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అ ందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఎంతో వ్యయ ప్ర యాసలతో కూడి నాణ్యత కలిగిన భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్దొడ్డ తిమ్మారెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ఆకుమళ్ళ యోగిరెడ్డి, మూల లక్ష్మిరెడ్డి, మూల రామకోటి రెడ్డి,మాడుగుల వెంకటేశ్వర్ రెడ్డి, బొచ్చు సుబ్బయ్య డీలర్ లు మూల రమణారెడ్డి, కంచర్ల కేశవయ్య, సచివాలయం కన్వీనర్ లు ముడ మంచు సాంబయ్య, మూడమంచు వెంకట కొండయ్య పంచాయతీ సెక్రెటరీలు బాలకోటయ్య, వీఆర్వో వెంగల్ రెడ్డి, యలమందయ్య సచివాలయ సిబ్బంది మరియు గ్రామ స్తులు పాల్గొన్నారు..

# చెడిపోయిన బోరు..

## పట్టించుకునే వారు ఎవరు..?



## - ట్రాక్టర్ల ద్వారా నీటిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న దళారులు !

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీ లోని వెంకటేశ్వర కా లనీలో పైపులైన్ కు వేసిన బోరు చెడిపోయి నెలల తరబడి కావస్తున్నా రిపేరు చేయకపోవడంతో కాలనీలో ని 8 వ లైన్ లో ఉండేప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సచివాలయంలోని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా రిపేరు చేయడంలేదని బయటనుండి ట్రాక్టర్ లలో వచ్చిన నీటిని కొనుక్కుని రోజులు వెళ్ళ దీస్తున్నామంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ట్రాక్ట ర్ నీళ్ళు కూడా ఆరు రోజుల కొకసారి వస్తున్నాయంటూకాలనీ మహిళలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖా అధికారులు పట్టించుకు ని బోరు రిపేరు చేయించి మంచి నీటి ఎద్దడి లేకుండా చేయాలని వెంకటేశ్వర కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# అట్టహాసంగా ప్రైవేటు పాఠశాలల ఆటల పోటీలు

## అగ్ని న్యూస్, మార్కాపురం

2వ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్ చెస్, కబడ్డీ పోటీలను ఓం సాయి వికాస్ విద్యానికేతన్ లో నిర్వహించారు. ఈ పోటీలను. మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, మార్కాపురం మండల ఎంఈఓ బి.రాందాస్ నాయక్, మార్కాపురం అపుస్మా ప్రెసిడెంట్ జి మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. కబడ్డీ నాలుగు విభాగాలలో మొత్తం 22 టీంలు, అదేవిధంగా చెస్ గేమ్ 78 మంది విద్యార్థినీ, విద్యార్థు లు పాల్గొన్నారు. కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లలో అన్ని విభాగాలలో ఓం సాయి వికాస్ విద్యార్థినీ, విద్యార్థులే విన్నర్స్ గా బహుమతులు పొందడం గర్వించ దగిన విషయం అని కరస్పాండెంట్ శ్రీనివాస్ అన్నారు. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. పోటీలను ప్రిన్సిపల్ చలమారావు పర్యవేక్షించారు.

















# కదం తొక్కిన జగనన్న సైన్యం

## - చంద్రశేఖరునికి జన నీరాజనం





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఎర్రగొండపాలెం పట్టణంలో గురువారం జరిగిన వైఎస్సార్ సీపీ ర్యాలీలో జగనన్న సైన్యం కదం తొక్కింది.ఎర్రగొండపాలెం మండల వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం వైష్ణవి ఫంక్షన్ హాలు లో జరిగింది.ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి తాటిపర్తి చంద్రశేఖర్ కు జగనన్న సైన్యం,ప్రజలు అడుగడుగునా నీరాజనం పట్టారు.పట్టణం లోని మాచర్ల రోడ్డులో గల వైసిపి ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ కార్యాలయం నుండి వైష్ణవి ఫంక్షన్ హాలు వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ అట్టహాసంగా జరిగింది.ఇన్చార్జి చంద్ర శేఖర్ కు అడుగడుగునా పూలతో స్వాగతం పలికారు.బాణసంచా పేలుళ్లు,డి.జె సౌండ్,పూల వర్షం తో చంద్రశేఖర్ కు ఘన స్వాగతం లభించింది. జై జగన్,జై చంద్ర శేఖరా నినాదాలు పట్టణం లో హోరెత్తించాయి.నియోజకవర్గంలోని ఐదు మండలాలలో జరిగిన ఆత్మీయ సమావేశాలు సక్సెస్ కావడంతో జగనన్న సైన్యం లో జోష్ నింపింది.నియోజకవర్గం లోని మండలాల్లో వర్గ విభేదాలు ఉన్నాయని పుకార్లు షికారు చేస్తున్న నేపథ్యంలో నియోజకవర్గం లోని ప్రతి నాయకుడు, కార్యకర్త తాటిపర్తిని కలవడం శుభ పరిణామ మైంది.ఇంచార్జి తాటిపర్తి పిలవకుండానే,ఆయన దగ్గరకు వెళ్లి,పరిచయం చేసుకుని,ఫోటోలు దిగి నీకు అండగా మేం ఉన్నామంటూ జగనన్న కుటుంబం ఆయనకు భరోసా కల్పించడం, ఆయన కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నాయకులకు,కార్యకర్తలకు భరోసా కల్పించడం తో మూడవసారి కూడా ఎర్రగొండపాలెం నియోజక వర్గంలో వైసిపి జెండా ఎగుర వేస్తామని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ ర్యాలీలో వైపాలెం ఎంపిపి డి.కిరణ్ గౌడ్,జడ్పిటిసి సిహెచ్.విజయభాస్కర్,మండల కన్వీనర్ కె.ఓబులరెడ్డి,ఎఎంసి మాజీ చైర్మన్ యు.శ్రీనివాసరెడ్డి, పిడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య,సచివాలయ మండల కన్వీనర్ జబీఉల్లా,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,వైసిపినాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## నేడు గోశాల కు శంకుస్థాపన



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణ సమీపంలో గోశాల నిర్మాణం కు అడుగులు పడుతున్నాయి. నేడు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ తదితరులు గోశాల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహిస్తారు. పట్టణం నుంచి కొండేపల్లి వెళ్ళే దారిలో ఉన్న దేవాదాయ శాఖ స్థలం లో గోశాల నిర్మాణం కానుంది. ప్రభుత్వం నుంచి స్థలం కేటాయింపు కోసం మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కృషి చేశారు. ఉన్నతాధికారులను ఒప్పించి ఎట్టకేలకు స్థలం కేటాయింపు చేశారు. నేడు శంకుస్థాపన చేసిన తర్వాత త్వరలోనే గోశాల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని కమిటీ సభ్యులు పియల్పీ యాదవ్, ఇమ్మడిశెట్టి వీరారావు, గుంటక వనజాక్షి లు తెలిపారు.

## గిద్దలూరు గ్రామీణ సీఐ గా దాసరి ప్రసాద్

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు గ్రామీణ సీఐ గా దాసరి ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.గురువారం సాయంత్రం ఆయన గిద్దలూరు సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మార్కాపురం డియస్పి వీర రాఘవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.



## డీఈ పవన్ కుమార్ కు

# ఘన సన్మానం



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం గృహ నిర్మాణ శాఖ డీఈ పవన్ కుమార్ ను గురువారం గృహ నిర్మాణ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన కు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. గృహ నిర్మాణ శాఖ ఎండీ చేతులు మీదుగా ఆయన అవార్డు స్వీకరించారు.ఈ సందర్భంగా మార్కాపురం గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో డివిజన్ లోని అన్ని మండలాల డీఈ లు,ఏఈ లు దుశ్శాలువాలతో,జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ దశరథ శర్మ, గిద్దలూరు డీఈ ఖాదర్ బాష, యర్రగొండపాలెం డీఈ సురేష్ బాబు, మార్కాపురం ఏఈ చందు, వర్క్ ఇన్స్పెక్టర్లు కర్నా నరసింహారెడ్డి,సరళ, కార్యాలయం సిబ్బంది పాలుట్ల హరిప్రసాద్, వెంకటరావు,వెంకటేశ్వర రెడ్డి, రంజిత్,అన్ని మండలాల ఏఈ లు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)